# ఆరోజు

మేడిది బహ్మానందం



వచ్చే ప్రతిబస్సుని చూచుకొంటూ ఒస్తాపులో చిక్కుకుపోయాను. సుమారు అరగంట నిలబడినా రైల్వే స్టేషన్‌కివెళ్ళే బస్సురాలేదు. అక్కడేనాతో సమానంటిప్పికతో నిల్చున్న ఒకవ్యక్తిమీద పడింది నా దృష్టి అప్రయత్నంగా.

ముప్ఫైఏళ్ళకు మించి వుండదతని వయస్సు. సుమారు ఆరడుగుల ఎత్తు. కొంచెం వంకీలుతిరిగిన జుట్టు, క్రాస్‌కట్ మీసం, మెడనుండి వ్రేలాడే పుర్రెతాడు లాంటి ఇంగ్లీష్‌కలర్ టై 'గ్రే' కలర్ ఫుల్‌సూటు-కాళ్ళకు స్కిన్‌కలర్ సాక్సు ఎంబాసిడర్ బూటు అబ్బ! ఇదేదో బిల్ల క్రింది రాబడిబాపతే అయివుంటుందనుకున్నాను.

ఇంతలో "బాబూరిక్షా కావాలా అంటూ నా ఆలోచనలకు భంగంకలించి ముందు కొచ్చాడొక రిక్షావాడు. అర్ధరూపాయి డబ్బులిచ్చి రిక్షాఎక్కి పోదామనుకొని రెండడుగులు ముందుకువేస్తూచివరిచూపుగా బస్సుకోసం వెనక్కి చూశాను. ఇంత సేపూ ఓపిగ్గా నిల్చున్నాను - ఇంతలో బస్సువస్తే పదహార్లుపైసలతో పోవచ్చునని మళ్ళీ వెనక్కిలాగింది మనస్సు. పైగా వాడు చూస్తే పెద్ద రౌడీలావున్నాడు. రూపాయో రెండో అడిగేటట్టున్నాడని రిక్షాఎక్కే ప్రయత్నం మానుకుని యధాస్థానంలో నిల్చుండిపోయాను.

"బాబూ! ఎవరైనా 'కేసిన్‌'కేసి ఎల్లాలంటే రండిబాబూ నిముసంలో దింపేస్తాను" అంటూ ఆ రిక్షావాడు ఆ షెల్టర్ లోని అందరివైపూ ప్రాధేయపూర్వకంగా చూశాడు.

ఎవరూ కదల్లేదు, పైగాటబిచ్చగాడ్ని చూసినట్టు విసుగ్గాచూశారు వాడివైపు. నేను ఆలోచించి తెగించి కాలుకదపబోయాను. 'ఎంతకావాలి?' తక్కున ఆగి పోయానాప్రశ్నవిని. అడిగింది నాముందు సూట్‌వాలా.

"రండిబాబూ! అర్ధరూపాయి ఇప్పించండి"

వాడడిగిన వరసచూస్తేఅప్పటివరకూ వాడికేంబేరాలు తగిలిట్టు కన్పించలా.

"అబ్బే ఎందుకుదండగ"

మొహంచిట్లించి కాప్స్టన్ సిగరెట్టు వెలిగిస్తున్న ఆ సూట్‌వాలానుఅసహ్యంతో చూశాను! కనీసంసూట్ పరువైనా వుంచాడుకాదేం అనుకొంటూ.

"పోనీ నలభై పైసలియ్యండి - రండి బేగి" అంటూసీటుదులిపాడు. నేనుఆతృతగా అతనివైపు చూశాను కానిఅతనిలో చలనంలేదే!

రిక్షావాడు రెండుక్షణాలాగి ఎదురు చూస్తూ-"ఏటిబాబూ! వస్తారా?" అన్నాడు ఆశగా.

"ఎందుకూ బస్సొస్తున్నట్టుంది"అన్నాడతను తాపీగా.

"హరి.... సీ" ఆశ్చర్యపోతిటు మనస్సులో మెదిలిందినాకు. నాలాగే అక్కడ వున్నఅందరూ అతన్ని అసహ్యంతోగమనించడం అతను పట్టించుకోలేదు.

ఏమనుకొన్నాడోఏమో రిక్షావాడుమీసుతోసినంత యియ్యండిబాబూ! యియ్యాల్టికి మీదేబోనీ అంటూరిక్షా ... దగ్గరగా తీసుకువచ్చాడు.

"ఏమిటోయ్ జీడిలాపట్టుకొని వదలవేం? చక్కాసుకోడానికి డబ్బుల్లేవా యేం?" అంటున్న ఆవ్యక్తికి గురించిఏమనుకోవాలో నాకాక్షణంలో అర్థంత లేదు. కాని అతన్ని మనిషిలాచూడ్డం మాత్రం అవసరమనుకున్నాను.

ఆ ప్రశ్నతో రిక్షావాడుకూడా నాలాగే అతన్నోపురుగును చూసినట్టు చూశాడు. "మరింత సేపూ ఎందుకు బేరాలాడేరు బాబూ! ఏదో..కాలీరిక్షా తీసికెళ్లాలని అడిగానుగాని" అంటూఎదో గొణిగాడు.

నాకాక్షణంలో– ఆ షెల్టర్లో వున్న వాళ్ళందరిముందూ ఆసూట్‌వాలాని ఇన్సల్ట్ చెయ్యాలనిపించింది. కానిఎలా? నేనే ఆ రిక్షావాడ్నైతే నానాబూతులూ తిట్టివుండును.

"నరేరావోయ్! – నలభై పెసిలిస్తాను" అంటూరిక్షాఎక్కి కూర్చొన్నాను దర్జాగా. ఆపెద్దమనిషి నావైపుచూడ్డం గమనించి నేనుకాలర్ సవరుకొని చిన్నపోజు కొట్టానే అతను కరెంటుతగిలినకాకిలాస్తంభానికి అంటుకుపోయాడు.

"బాబూ మీకిష్టమైతే అయన్నికూడా ఎక్కమంటాను– చెరో పావలా యిప్పించండి" అని ఆ రిక్షావాడనడం ఆ సూట్‌వాలావచ్చి నా సరసనచేరడం ఒకేసారి జరిగాయి. నా కిష్టంలేకపోయినా అంత ఖరీదుగల సూట్ వేసుకున్నందుకేమో అతన్ని అభ్యంతరపెట్టలేకపోవడం నా చేతకానితనం.

రిక్షావాడు రిక్షాతొక్కుతుంటే వాడి చిరిగిన షర్ట్‌లోంచి ఉబికిన నరాలు ఎలాంటి పాషాణహృదయుడికైనా జాలి కల్పిస్తాయి. ఈ రిక్షావాడి కిలాంటి అపకతవకబేరాలెన్నిటిలో ఒక అర్థరూపాయి వస్తుంది. అలాంటి అర్థరూపాయలెన్నివస్తే అతనికి రోజు గడుస్తుంది. ఇంత కష్టజీవులపైదుండాల్సిన సానుభూతి నూటికెంతమంది కుంటుంది? మనుషుల్ని మనుషులతో లాగించే యీదేశం ఎప్పుడు బాగుపడుతుంది?— ఇలాంటి ప్రశ్నలెన్నో నాలో తలెత్తసాగాయి. ఆ రిక్షావాడి స్థానంలో యీ సూట్‌వాలాను వూహించుకుంటే నాకు కొంచెం కోపం తీరినట్లయ్యింది. ఆ రిక్షావాడికేదో ఉపకారం చేసినట్లయ్యింది.

"ఏదీ మీ పావలా యిలా యివ్వండి" అంటూ చెయ్యిచాచాడు పెద్దమనిషి నా ఆలోచనల్లకు అంతరాయం కలిగిస్తూ. ఇలాంటి పెద్ద మనుషులను చూసి నేను నేర్చుకోవలసిందింకా చాలా వుందనిపించింది. జేబులోంచి ఒకపావలాతీసి అతని చేతిలో పెట్టాను. ఇద్దరం రిక్షా దిగాం. ఆ సూట్‌వాలా జేబులోంచి అర్థరూపాయి తీసి ఆ రిక్షావాడికిచ్చాడుఎంతో ఠీవిగా.

"ఏం అర్థరూపాయిస్తున్నారు ?" చిరాగ్గా అడుగుతున్న రిక్షావాడ్ని చూసి నేనాశ్చర్యపోయాను. అంతకు పూర్వం "బాబూ మీకు తోసినంత యియ్యండి" అన్నప్పటికీ, యిప్పటికీ వాడి మొహంలో చెప్పలేనంత మార్పు.

"ఏం నువ్వడిగిందదేగా," అతని కంఠం కీచుమంది.

"ఏటీ— అల్లంత దూరం కాడ్నించి స్టేషన్ కదురూపాయా? ఏంటయ్యోయ్? ఇదేం సిటీ అనుకొన్నావేటి— యిద్దరి మనుసులకి అద్దరూపాయిస్తాడంట! అద్ద రూపాయి! రూపాయిక్కాడెట్టి ముందుకి కదులు" అంటున్న రిక్షావాడ్ని, వాడి వందకు కట్టివున్న తావీదునీ చూడ్డం తప్ప నా మెదడు మొద్దుబారిపోయింది.

"ఏంవోయ్ వేషాలేస్తున్నావా— యీ డబ్బుకూడా యివ్వను నీ దిక్కున్నచోట చెప్పుక్కో, ఫో" అంటూ అటు కదిలిన సూట్‌వాలాను రెక్కపట్టి ఒక్కడుగు వెనక్కి లాగాడా రిక్షావాడు. అతనా వూపుకు వెనక్కితూలి పడబోయి నిలదొక్కుకున్నాడు.

అప్పటికే మా చుట్టూ చాలామంది చేరారు? వింతగా చూస్తూ. రిక్షావాళ్ళు కూడా చాలామంది చేరడంలో నా వొళ్ళు చల్లబడింది.

ఆ వ్యక్తి నా వైపు చూసి: "చూశారా వీడి పొగరు— దబాయిస్తే యిచ్చేస్తాం అనుకుంటున్నాడు. పచ్చినా పైసా ఇవ్వొద్దు. మీరేం మాట్లాడరేం?" అంటున్నాడు.

"పోనీ ఆ అర్ధరూపాయి కూడా ఆ బాబుకే యిచ్చెయ్యరా కాఫీ తాగుతాడు." అంటున్నాడు యింకో రిక్షావాడు. వెంటనే మా రిక్షావాడి చేతిలోని అర్ధరూపాయి సూట్‌వాలా కాళ్ళముందుపడింది.

గుంపు పెరిగిపోతూంది. కొత్తగా వస్తున్నవాళ్ళు 'ఏవిఁటి? ఏఁవిటి,' అంటున్నారు. కధ తెలిసినవాళ్ళు అక్కడేదో ఖూనీ జరిగినట్టు మమ్మల్నిద్దర్నీ చూపించి గుసగుసలాడుతున్నారు.

ఎవడో అంటున్నాడు. "రిక్షావాడిదే అబద్దమైతే ఆ అర్ధరూపాయి ఎందుకు విసిరేస్తాడు?' అని. నాకు సిగ్గుతో శరీరం ముడుచుకుపోయింది. ఇక ఒక క్షణం అక్కడున్నా మానం దక్కేటట్టులేదు. పైగా తన్నులు తగిలినా తగలొచ్చు. అతనికైతే సిగ్గూ శరమూ లేదు.

వెంటనే ఓ పావలాతీసి ఆ సూట్‌వాలా చేతిలో కుక్కాను. "ఎందుకండీ గొడవ మీరో పావలాకలిపి యిచ్చెయ్యండి" నాకు బండికి టైం అయిపోయింది. అంటూ ఆ గుంపునుండి బయటపడ్డాను. అతనేదో చెప్పబోతున్నా వినకుండా.

క్యూలో నిలబడ్డా నా ఆలోచనలటే వున్నాయి. నాకు అర్ధరూపాయి వదలినా ఎందుకనో బలే సంతోషంగా వుంది.

ఇంతలో పరిగెత్తుకుంటూ నాదగ్గరకు వచ్చాడా రిక్షావాడు "బాబూ ఏటీ అనుకోకండి ఆడికి బుద్దిసెప్పాలనీ అలాగన్నాను మీ పావలా మీరు తీసుకోండి" అంటూ పావలా నా చేతిలో పెట్టి వచ్చినంత వేగంగా దూసుకుపోయాడు.

నానోరు తెరిచింది తెరిచినట్టే వుండిపోయింది. నా మెదడులో ప్రశ్నలు అనమాన వ్యాసార్ధాలు గల గోళాలా చకచకా తిరిగాయి!

జయశ్రీ